



తడకనపల్లిలో గ్రామ రెవెన్యూ సభలో పట్టాలు చూపి, మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

'ఉల్లి' పరిహారంలో తికమక

● ఎకరాలకు సరిపడా నిధులివ్వని వైనం ● రైతులందరికీ సాయం అందడంపై సందేహాలు ● నేడు జమ చేయనున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉల్లి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎకరాకు రూ.20వేల పరిహారాన్ని శనివారం రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. పరిహారం నిధుల విడుదలలో తికమక నెలకొంది. అధికారులు ప్రకటించిన ఎకరాలకు సరిపడా నిధులను ప్రభుత్వం ఇవ్వలేదు. దీంతో ఉల్లి రైతులందరికీ సాయం అందుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఖరీఫ్‌లో 60 వేల ఎకరాల్లో ఉల్లిని రైతులు సాగు చేశారు. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.1.5 లక్షల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఈ ఏడాది ఆగస్టులో కురిసిన వర్షాలకు ఉల్లి దెబ్బతినడంతో మార్కెట్‌లో ధర దక్కలేదు. క్వింటా కనిష్ట ధర రూ.501కి పడిపోయింది. కర్నూలు మార్కెట్‌కు సరుకు తెచ్చినా ధర లేక బయట తక్కువ ధరకు అమ్ముకుని వెళ్లిపోతున్నారని పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన ముఖ్యమంత్రి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.1200కు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ప్రారంభించిన మూడు రోజులకే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ఆపేశారు. మూడు రోజుల్లో 1226 టన్నుల మాత్రమే ఉల్లిని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశారు. నిల్వ చేసుకోవడానికి వీలు లేకపోవడంతో కొనుగోళ్లు ఆపేశారు. క్వింటా రూ.1200కు కొన్నా కూడా రైతుకు నష్టమే వచ్చింది. రైతుకు పెట్టుబడి కూడా దక్కలేదు. ఆ తరువాత ట్రేడర్లు కొనుగోలు చేసిన ధర రూ.1200 కంటే తక్కువ ఉంటే ఆ తేడా మొత్తాన్ని బోనస్‌గా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా అందుకు పలు నిబంధనలు పెట్టడంతో రైతులకు ప్రభుత్వం నమ్మకం కలగలేదు. దీంతో చాలా మంది రైతులు పొలాల్లోనే వదిలేశారు. ఆ పరిస్థితుల్లో ఉల్లి రైతులకు ఎకరాకు రూ.20 వేలు ఇస్తామని సెప్టెంబర్‌లో స్వయానా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ నిధులను శనివారం రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 37,752 మంది రైతులకు రూ.128.33 కోట్లు జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కర్నూలు జిల్లాలో 31,352 మంది రైతులకు సంబంధించిన 54,061.97 ఎకరాలకు రూ.99.92 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వం ప్రకటించినట్లు ఎకరాకు రూ.20వేల చొప్పున ఇవ్వాలంటే రూ.108.12 కోట్లు అవసరం అవసరానికంటే రూ.8.2 కోట్లను తక్కువగా ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో రైతులందరికీ ఈ పరిహారం అందుతుందో లేదోనన్న సందేహం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందరికీ అందేలా చూడాలని రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



దేవనకొండ మండలం కప్పట్రాళ్లలో ఉల్లిని గ్రేడింగ్ చేస్తున్న రైతులు (ఫైల్)

అందరికీ అందేలా నిధులివ్వాలి



ఖరీఫ్‌లో ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.20వేలు ఏ మాత్రం సరిపోదు. కనీసం అదైనా ఇస్తే రైతులకు కాస్తో కూస్తో ఉపశమనం దక్కుతుంది. అలాంటి సమయంలో సరిపడా స్థాయిలో నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం దుర్మార్గం. ఎకరాలకు సరిపడా నిధులను విడుదల చేసి ఉల్లి రైతులందరికీ పరిహారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

రెవెన్యూ గ్రామ సభలు ప్రారంభం

- రాజముద్రతో కూడిన 94 వేల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 2 నుంచి 9 వరకు 141 గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభలలో రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన 94 వేల 90 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి తెలిపారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలను ప్రారంభించి రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలో యజమాని పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, సామాజిక హోదా, ఫోటో తదితర వివరాలు అన్ని ఉంటాయన్నారు. క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే సంబంధిత పొలం వివరాలు అని వస్తాయన్నారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ రైతులను కోరారు. యూరియా, పురుగు మందులు, ఎరువులు ఎక్కువగా వాడడం ద్వారా ఆరోగ్యం మీద ఎక్కువ ప్రభావం చూపిస్తాయని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. ప్రజలు సంపాదించుకున్న ఆస్తులలో ఏ నాయకుని ఫోటో లేకుండా రాజముద్ర ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రీ సర్వే సమస్యలు ఉన్నవాటిని సరిచేసే విధంగా మరల రీ సర్వే చేసిందన్నారు. అందులో భాగంగానే కల్లూరు మండలంలోని 5 గ్రామాలలో పూర్తయిన రీ సర్వే గ్రామాల్లో నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా అంతట 3 వేల 216 పాస్ పుస్తకాలను, తడకనపల్లె గ్రామంలో 1138 నూతన పాస్ పుస్తకాలను ఈనెల 9వరకు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను అందచేశారు. పొదుపు గ్రూప్ లకు స్త్రీ నిధి కింద మంజూరు అయిన రుణ పత్రాలను పొదుపు గ్రూప్ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, సగర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, తడకనపల్లె సర్పంచ్ సహేరాబీ, ఉలిందకొండ సొసైటీ చైర్మన్ ఇవి రమణ, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబీ, అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చీకటిని చీల్చిన జ్ఞానకిరణం సావిత్రిబాయి

- నేడు సావిత్రిబాయి పూలే జయంతి



ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

దేశం గర్వించదగ్గ మహిళ...సామాజిక చైతన్యాన్ని ఎలుగెత్తి చాటిన సామాజిక విప్లవకారిణి... చీకటిని చీల్చిన జ్ఞాన కిరణం మనదేశపు తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాందంచుకున్న మహోన్నత మహిళ, రచయిత సంఘసంస్కర్త...ఆమె ఎవరో కాదు సావిత్రీబాయిపూలే. మహాత్మజ్యోతిరావు పూలే భార్యగానే అందరికి తెలుసు. కాని తనొక మహిళా ఉద్యమ గొంతుక, చైతన్య పతాక అన్న సంగతి కొందరికే తెలుసు. అవమానాలు ఎదుర్కొని, అన్యాయాన్ని ఎదిరించి సామాజిక విప్లవ పోరాటాన్ని దశదిశలా నడిపిన ధీశాలి. ఆమె జయంతి సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకా నయాగావ్ 1831 జనవరి 3న రైతు దంపతులైన ఖండోజి నవ్‌సే పాటిల్, లక్ష్మీబాయి దంపతులకు జన్మించిన ఆమె గురజాడ చెప్పినట్లు చరిత్రనే తిరగరాసింది. బ్రాహ్మణ ఆధిపత్యం కొనసాగుతున్న ఆ కాలంలో సంఘసంస్కరణకు బాటలు వేసింది. తొమ్మిదేళ్ళ వయస్సులోనే పన్నెండేళ్ళ మహాత్మ జ్యోతిరావును వివాహమాడారు. భర్త సహకారంతో చదువుకుని, తన మాదిరి మహిళలందరూ చదువుకుంటే సమాజం వేగవంతమవుతుందని భావించి 1848 మే 12న బహుజనుల కోసం పూనేలోని బుధవార్‌పేట్‌లో మొదటి పాఠశాలను ప్రారంభించి దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలయింది. ఛాందసవాదులు ఆమెపై దాడులు చేసినా భయపడలేదు. నాలుగేళ్ళలో 20 పాఠశాలలు ప్రారంభించి ఉచితవిద్యను ఆందించింది. అస్పృశ్యులకోసం మంచిబావిని తవ్వించారు. అస్పృశ్యుల విద్య కోసం అహిల్యాశ్రమ్ అనే పాఠశాలను ప్రారంభించారు. 1849లో పూలే దంపతులు సంఘబహిష్కరణ చేసినా తన సామాజిక కార్యక్రమాలు ఆపలేదు. సమాజ సేవ ఒకపక్క, ఉపాధ్యాయినిగా మరో పక్క పనిచేస్తూనే తనకలానికి పదను పెట్టి కవిత్వాన్ని రాశారు. 1854లో కావ్యపూలే కవితా సంపుటిని తీసుకొచ్చారు. 1860లో వితతంతువులకు శిరోముండనం చేయవద్దని క్షురకులను చైతన్య పరిచి వారితో ఉద్యమం చేయించి విజయం సాధించారు. 1868లో అంటరానితనం వ్యతిరేకంగా పోరాడారు. 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి ఆ సంస్థ ద్వారా బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలన కోసం, సతీసహగమనం రూపుమాపడం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారు. 1873 డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో వివాహం జరిపించారు. బ్రాహ్మణ విధవరాలి కుమారుడిని దత్తత తీసుకొని యశ్వంత్‌గా నామకరణం చేసి వారిఆశలకు ఆశయాలకు అనుగుణంగా పెంచారు. 1870, 1896 సంవత్సరాలలో కరువు కబళిస్తే సుమారు 2వేల మందికి అన్నదానంచేశారు. వారు నిర్వహించే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టారు. 1890 నవంబర్ 28న భర్త మరణించడంతో తన భర్త చితికి తనే నిప్పంటించి సంప్రదాయాలకు చెల్లుచీటివేశారు. 1891లో పావన కాశీసుబోధ్ రత్నాకర్ అనే మరో కావ్యాన్ని రాశారు. జ్యోతిబా భాషణే అనే నాల్గుసంపుటాలకు సంపాదకత్వం వహించారు. సావిత్రీబాయి భాషణే వాగనీ అనే గ్రంథం సావిత్రీబాయి ఉపన్యాసాలతో, పాటలతో గ్రంథం విడుదలైంది. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధిరావడంతో తన కుమారుడితో కలసి చికిత్సకు నడుంబిగించారు. ఈ క్రమంలోనే 1897 మార్చి 10న ప్లేగు వ్యాధితో మరణించారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రీబాయి స్మృత్యర్థం తపాల స్టాంపును విడుదల చేసింది. పూనేవిశ్వవిద్యాలయానికి సావిత్రీబాయి విశ్వవిద్యాలయంగా పేరు మార్చారు.

హక్కులొక్కటే కాదు.. సామాజిక సమస్యలూ ముఖ్యమే

-శ్యామల, ఐద్వా జిల్లా అధ్యక్షులు



మహిళలకు హక్కులు ఎంత ముఖ్యమే సామాజిక సమస్యలపై పోరాటం చేయడం కూడా ముఖ్యమే. ఈ రోజు మన దేశంలో మహిళలు చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే కారణం ఆ మహానుభావురాలు సావిత్రిబాయిపూలె. స్త్రీ జాతికి వెలుగు దివ్వెగా నిలచిన సావిత్రీబాయి స్త్రీజాతికి గర్వకారణం. కులవివక్షవ్యతిరేక ఉద్యమాల్లో, స్త్రీ హక్కుల పోరాటంలోనూ సావిత్రీబాయి ఎనలేని పోరాటం చేశారు. శ్రమించి పని చెయ్యండి, శ్రద్ధగా అధ్యయనం చేయండి, మంచి మార్గంలో నడవండి అన్నది సావిత్రీబాయిపూలే నినాదం.

ధీరత్వానికి ప్రతీక సావిత్రి బాయి పూలే

- నల్లబోతుల నాగమణి, హెచ్‌ఎం, ఎమ్మిగనూరు



ఆనాడు అసమానతలున్న సమాజంలో ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని మహిళల్ని సమాయత్త పరిచి, వారికి విద్యాబుద్ధులు నేర్పంచి వారిని సంఘసంస్కరణ ఉద్యమాల్లో పాల్గొనేలా చేశారు. మనుషుల్ని, సమాజాన్ని, వ్యవస్థను మార్చడం మామూలు విషయంగా భావించలేం. ఈ నాటికి మహిళలుగా పోరాడుతూనే ఉన్నాం. ఇంకా పోరాడాలి. సావిత్రిబాయి పూలే అందించిన ఉద్యమస్ఫూర్తి రగిలించిన చైతన్యాన్ని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలి. అసమానతల సమాజం అంతమయ్యే వరకూ పోరాడాలి. ఏ మహిళా సమస్యలు ఎదుర్కొన కూడదని, ఏ మహిళ సంఘంలో గౌరవం కోల్పోకూడదని నిరంతరం ఆమె తపించారు. మూఢాచారాలు, దురాచారాలు సంఘంలో అంతర్భామైన కాలంలో ఒక అలలా, ఉప్పెనలా ఎగసి పడి సామాజిక రుగ్మతల అంతమే పంతంగా కలంతో గళంతో పోరాటం చేశారు. ఆమె ఆశయాలు కొనసాగించాలి.

సామాజిక విప్లవం సృష్టించిన మాతృమూర్తి

- డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, కర్నూలు



సామాజిక ఉద్యమంలో 1848 నుంచి 1897 వరకు 50 సంవత్సరాల కాలం పాటు జీవితాన్ని త్యాగం చేసిన వారు లేరు. ఈ అరుదైన అవకాశం సావిత్రిబాయి పూలేను మాత్రమే వరించింది. ఆమే సాగించిన 50 సంవత్సరాల ఉద్యమజీవితం ఎందరికో స్ఫూర్తి దాయకం. విద్య మాత్రమే స్త్రీ , శూద్ర, అతిశూద్ర , ఆదివాసి ప్రజలకు బ్రాహ్మణులు సృష్టించిన బానిస వ్యవస్థ నుండి విముక్తి పొందటానికి శక్తినివ్వగల ఆయుధం అని గుర్తించారు. వేల సంవత్సరాలుగా విద్యను దూరం చేసిన సమాజానికి విద్యను ఇవ్వడం కోసం ఉద్యమాన్ని ప్రారంభించారు. కుల, లింగ వివక్షకు వ్యతిరేకంగా నిలిచిన సామాజిక విప్లవకారిణి. ఆమే శూద్ర, అతిశూద్ర, బాలికల విద్యకు తలుపులు తెరవడం సాహసమేనని చెప్పాలి. ఆమే పాఠశాలకు వెళ్ళే దారిలో అడుగడుగునా అవాంతరాలు ఎదురైనా, వాటిని సహనంతో ధైర్యంగా ఎదుర్కొన్నారు. స్త్రీ హక్కుల పోరాటం, బాల్యవివాహం, సతీసహగమనం, విధవల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమం చేశారు. గర్భవతులైన వితంతువుల కోసం ఆశ్రయ గృహాలు ఏర్పాటు చేశారు. స్త్రీ శరీరంపై హక్కు స్త్రీకే అనే భావనను ఆచరణలో చూపించారు. విద్య లేకపోతే విముక్తి లేదు. అని చాటిన మహిళ సావిత్రిభాయిపూలే...



క్రీడాకారులను అభినందించిన ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు జిల్లా పరిషత్

డిసెంబర్ 27,28,29 తేదీల్లో హైదరాబాదులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ తరఫున పతకాలు సాధించిన క్రీడాకారులను ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ అభినందించారు. క్రీడల్లో పాల్గొన్న 30 మంది క్రీడాకారులలో ఏడుగురు బంగారు పథకాలు, ఆరుగురు సిల్వర్ పథకాలు, 10 కాంస్య పథకాలు పథకాలు సాధించారు. ఎస్‌పి మాట్లాడుతూ రాబోయే కాలంలో మీరు ఇంకెన్నో పథకాలు సాధించాలని, భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్ కు గౌరవం తీసుకు రావాలని సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉత్సాహం, మనోధైర్యము పెంపొందుతుందని ఎస్‌పి అన్నారు. విలువిద్య ప్రదర్శించడానికి క్రీడా కారులకు సమయస్ఫూర్తి ,అంకితభావం మీ బలాన్ని నమ్మండి , వైఫల్యానికి ఎప్పుడు భయపడ కండన్నారు.

శివానికి ఘన సన్మానం

ప్రజాశక్తి-మద్దికేర : జాతీయ స్థాయిలో రాష్ట్రీయ బాల పుష్కార అవార్డు అందుకున్న గ్రహీత శివానిని మద్దికెర ఎంపిడిఒ కార్యాలయంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎంపిడిఒ కొండయ్య, మాజీ సర్పంచి వెంకటేశ్వర్ రెడ్డి, జడ్‌పిటిసి మురళీధర్ రెడ్డి, ఎంపి అనిత యాదవ్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలతో శివానిని ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ శారీరక వైకల్యం క్రీడలకు ఆటంకం కాదని, పట్టుదల ఉంటే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని శివాని నిరూపించిందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 'రాష్ట్రీయ బాల పురస్కార్' అందుకోవడంతో ఆమె పేరు దేశవ్యాప్తంగా మారుమోగిందన్నారు. శివాని విజయం కేవలం ఒక జిల్లాకో, రాష్ట్రానికో పరిమితం కాదన్నారు. వైకల్యంతో బాధపడుతున్న ఎందరో యువతీ యువకులకు ఆమె ఒక గొప్ప స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మద్దికేర వంటి చిన్న గ్రామం నుంచి వచ్చి, దేశ రాజధానిలో రాష్ట్రపతి ప్రశంసలు అందుకోవడం ద్వారా "సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదు" అని ఆమె నిరూపించిందన్నారు. అనంతరం ఆమె సాధించిన విజయానికి మాజీ సర్పంచి కొత్తపేట వెంక టేశ్వర్‌రెడ్డి రూ.3000 నగదును అందజేశారు.



104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం కార్మికకర్షక భవన్‌లో నిర్వహించారు. 104 ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మహేశ్వరరావు మాట్లాడుతూ 104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. గత 14 రోజులుగా దశలవారీగా వారు నిరసనలు చేస్తున్నారని, వినతి పత్రాలు ఇస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దుర్మార్గం అన్నారు. భవ్య ఏజెన్సీ కార్మిక చట్టాలను అమలు చేయకుండా వేతనాలు ఏజెన్సీ తీసుకున్న దానికంటే తక్కువ వేతనాలు ఇస్తుందన్నారు. క్యాజువల్ లీవ్స్ ఇవ్వకుండా కార్మికులను వేధిస్తున్నదన్నారు. ఇది చాలా దుర్మార్గమని ప్రభుత్వం వెంటనే భవ్య ఏజెన్సీ పైచర్యలు చేపట్టి 104 ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులు చేసే పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని మద్దతిస్తామన్నరు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్. నరసింహులు మాట్లాడుతూ 104 ఉద్యోగులు పైభవ్య ఏజెన్సీ చేస్తున్నటువంటి దుర్మార్గమైన వేధింపులను తక్షణమే మానుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని , క్యాజువల్ లీవ్స్ నెలకు నాలుగు తప్పకుండా ఇవ్వాలని, ఐదు సంవత్సరాలు సీనియార్టీ చేసిన ఉద్యోగులకు జీతంపెంపు చేయాలన్నారు. బఫర్ స్టాఫ్ ను నియమించకుండా కార్మికులను బానిసల్లాగా పని చేయించుకుంటూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్న భవ్య ఏజెన్సీ పై చట్టపరంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, లేకపోతే రాబోయే రోజుల్లో 104 ఉద్యోగులు చేసే పోరాటంలోప్రత్యక్షంగా పాల్గొని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా రూపు దాలుస్తుందని హెచ్చరించారు.ట్రాన్స్‌పోర్టు రంగం జిల్లా కార్యదర్శి కె. ప్రభాకర్ , సిఐటియు జిల్లా నాయకులు టి రాముడు , 108 ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ బి.తారక రామ్ ,అర్బన్ హెల్త్ సెంటర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్‌బాషా ,భవన నిర్మాణ కార్మిక సంఘం నగర ఉపాధ్యక్షులు జి .ఏసు రాజు మాట్లాడుతూ మద్దతు తెలిపారు. జి. చంద్రహాస్, వినోద్ కుమార్, ఇలియాజ్, బతుకన్న తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అందరి సమ్మతితోనే నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం

కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికల్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సంఘం అల్యూమినినీ ఆధ్వర్యంలో రూ.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన మల్టీ యుటిలిటీ సెంటర్ భవన నిర్మాణం అందరి సమ్మతితోనే చేపడుతున్నామని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నర్సమ్మ అన్నారు. శుక్రవారం తనను కలిసిన ఎపిడిజిఎ నాయకులు విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ గత నెల 26న మంత్రి టిజి.భరత్ ఆధ్వర్యంలో కాలేజీలో జరిగిన సమావేశంలో గతంలో గ్రౌండ్‌లో నిర్మాణం పై ఏర్పడిన వివాదం పరిష్కరించేందుకు గ్రౌండ్ లో కాకుండా గ్రౌండ్ కు ఇబ్బంది లేకుండా మల్టీ యుటిలిటీ భవన నిర్మాణానికి అందరి సమక్షంతోనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ భవన నిర్మాణం పై ఎపిజిడిఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ ఆనందబాబు, ఎపిజిడిఎ నాయకులు డాక్టర్ విజయ శంకర్, రామకృష్ణ నాయక్, డాక్టర్ గంగన్న, డాక్టర్ రమణలు మాట్లాడుతూ కాలేజీ గ్రౌండ్ కు విద్యార్థుల ఆటంకం లేకుండా, భవనానికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మల్టీ యుటిలిటీ భవనం ఎవరి నిర్వహణలో ఉంటుందని అడగగా భవనం నిర్వహణ పూర్తిగా కాలేజీ ప్రిన్సిపల్ చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. దీంతో ఎపిజిడిఎ నాయకులు ఒప్పుకున్నారు. ఇప్పటికే ఈ అంశంపై చాలాసార్లు చర్చలు జరిగాయని, గ్రౌండ్‌కు ఇబ్బంది లేకుండా నిర్మాణం అంటేనే మంత్రి ఆధ్వర్యంలో అందరూ ఒప్పుకున్నారని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాష్ట్రతపూర్వకంగా ఇవ్వాలని ప్రిన్సిపల్ కోరారు. 26వ తేదీ నిర్ణయం తీసుకోగా ఇంతవరకు ఎటువంటి అభ్యంతరం తెలుపలేదని, ఇప్పుడు కూడా రాతపూర్వకంగా ఇవ్వలేదని, కారణాలు వివరిస్తూ రాత పూర్వకంగా ఉంటేనే పై అధికారులకు తెలియజేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎటువంటి అభ్యంతరం అయినా అభ్యంతరానికి గల కారణాలు తెలుపుతూ రాత పూర్వకంగా ఇవ్వాలని ఆమె తెలిపారు.





ఉమాదేవి భౌతిక కాయాన్ని, సిపిఎం నాయకులు వెంకటేశ్వర రెడ్డి

ఉమాదేవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి


క్లస్టర్ సిపిఎం నాయకులు వెంకటేశ్వర రెడ్డి

ప్రజాశక్తి-మద్దికేర : గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికురాలుగా పనిచేస్తున్న ఉమాదేవి శుక్రవారం గుండెపోటుతో మరణించింది. సిపిఎం క్లస్టర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు పత్తికొండ మండల కార్యదర్శి ఎం రవిచంద్ర ఆమె భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఉమాదేవి మద్దికేర గ్రామపంచాయతీలో 20 ఏళ్లుగా పంచాయతీ కార్మికురాలుగా విధులు నిర్వహిస్తూ చురుగ్గా పనిచేసే వారన్నారు. కరోనా లాంటి సమయంలో కూడా ప్రాణాలు తెగించి పనిచేశారన్నారు. ఎన్నోఏళ్లుగా పని చేస్తున్నప్పటికీ పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నాలుగు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణకు కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులకు తక్షణమే నెలనెలా వేతనాలు, పనిచేసే సమయంలో భద్రతా పరికరాలు, పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉమాదేవి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి, రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇఒ, సర్పంచి ఉమాదేవి కుటుంబాన్ని ఆదుకోవాలని పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం మరణించిన సందర్భంగా కూడా ఎలాంటి పరిహారం ఇవ్వటం లేదన్నారు.

రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

పట్టా పాసుపుస్తకాల పంపిణీ ఎమ్మెల్యే దస్తగిరి

ప్రజాశక్తి-సి బెళగల్



రైతులకు భరోసా కల్పించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ చేసినట్లు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తిగిరి తెలిపారు. సి బెళగల్ మండలం మాల సోమాపురం రెవిన్యూ పంచాయతీలోని సంఘాల సచివాలయంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి శుక్రవారం భూ పట్టా పాసుపుస్తకాల పంపిణీ చేశారు. మొదటి విడతలో భాగంగా బురాన్‌దొడ్డి, గుండ్రేవుల, పలుకుదొడ్డి, పోలకల్, మాలసోమాపురం గ్రామాల్లో సుమారు 6991 వరకు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో భూ హక్కుదారులను తుంగలో తొక్కేందుకు జగన్మోహన్ రెడ్డి ఫొటోస్ పెట్టుకున్నారని, అదీ చట్ట వ్యతిరేకమన్నారు. టిడిపి ప్రభుత్వం గుర్తించి రాజముద్ర కలిగిన పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి రైతులకు అండగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాణెమ్మ, ఆర్ ఎస్ టిడి వెంకటేశ్వర్లు, కార్యదర్శి సుంకన్న, సర్పంచి హనుమంతు, విఆర్ఒ శ్రీనివాసులు, కన్వీనర్ చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ చిన్న తిమ్మప్ప, మండల నాయకులు అమర్, మాజీ సర్పంచి హనుమంత్ యాదవ్, పలు గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిరంతర ఉద్యమాల్లో యుటిఎఫ్ ముందంజ

- జిల్లా కార్యదర్శి గాదిలింగ

ప్రజాశక్తి - ఆదోని

విద్యారంగంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జరిగే నిరంతర ఉద్యమాల్లో యుటిఎఫ్ ముందంజలో ఉందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాది లింగప్ప తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సీనియర్ నాయకులు, ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్, సల్లావుద్దీన్, షేక్షా, రంగప్ప, గిరిబాబు, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి చేతులమీదుగా క్యాలెండర్, డైరీని శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కొత్త సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ఐక్యమత్యంతో ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని నాయకులు కోరారు. ఆదోని మండల అధ్యక్షులు హెచ్‌బిడి.సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఎస్.లింగన్న, కౌతాళం మండల ప్రధాన కార్యదర్శి ఓంకార్, ఆదోని అర్బన్ అధ్యక్షులు నాగేష్, ఆస్పరి ప్రధాన కార్యదర్శి బాబు, ఆదోని మండల గౌరవాధ్యక్షులు ఎలికె.బసప్ప, సీనియర్ నాయకులు, జిల్లా కౌన్సిలర్లు మల్లయ్య, పెద్దయ్య, రుద్రముని, కృష్ణుడు, ఓంశాంతి, మల్లికార్జున, నారాయణ, జనార్ధన్, రాజా హుస్సేన్, రాముడు, మొహిద్దీన్ బాషా, మల్లికార్జున, నాగేంద్ర, జనార్ధన్, సిద్ధప్ప, శివకుమార్ గౌడ్, హనుమంతు, గంగాధర్, చెన్నప్ప పాల్గొన్నారు.

ప్రజల పక్షపాతి.. ప్రజాశక్తి : ఎంపిడిఒ జ్యోతి


ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి - దేవనకొండ

ప్రజల పక్షాన నిలుస్తూ అందరి అభిమానాన్ని, మన్ననలు పొందిన పత్రిక ప్రజాశక్తి అని ఎంపిడిఒ జ్యోతి, ఏపీవో రాజు నాయక్ తెలిపారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ... ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజాశక్తి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మండల గ్రామ సచివాలయాధికారి రఫీ, పంచాయతీరాజ్ ఎఇ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ఆదోని జిల్లాపై ప్రభుత్వం స్పందించాలి

- సంఘీభావం తెలిపిన వైద్యులు

ప్రజాశక్తి - ఆదోని


దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న రఘురామయ్య

ఆదోని జిల్లా సాధన కోసం ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సమంజసం కాదని జెఎసి నాయకులు రఘు రామయ్య, మధుసూదన్ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదోని జిల్లా సాధన కోసం కోట్ల విగ్రహం వద్ద జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శుక్రవారం 48వ రోజుకు చేరాయి. దీక్షలో మాబాషా, కిరణ్, రామకృష్ణ, బసిరెడ్డి, అజయ్ కుమార్, గిరి, మాధవస్వామి, నబీ రసూల్, శేఖర్, రసూల్ కూర్చున్నారు. డాక్టర్ అసోసియేషన్ నాయకులు డాక్టర్లు గోపీనాథ్, సైపుల్లా, శ్రీనివాసులు, విజయ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోని ఉమ్మడి రెవెన్యూ డివిజన్ అభివృద్ధి చెందాలంటే జిల్లాతోనే సాధ్యమన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి వివరిస్తామని రఘురామయ్య పేర్కొన్నారు. దేవిసింగ్, వీరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

'ప్రతి రైతూ భూసార పరీక్షలు చేయించుకోవాలి'

ప్రజాశక్తి - చిప్పగిరి

పొలం ఉన్న ప్రతి రైతూ భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని కర్నూలు ఎడిఎ వేదమణి, ఎఒ శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం రామదుర్గం, నగరడోన, బెల్గళ్ రైతు సేవా కేంద్రాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి భూసార పరీక్షలు చేయించుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించారు. వారు మాట్లాడుతూ... ప్రతి రైతూ పొలంలో భూసార పరీక్షలు చేయించుకుంటే ఏ ఎరువులు వాడితే అధిక దిగుబడి వస్తుందో తెలుసుకోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. రైతులు రసాయనిక ఎరువులు పూర్తిగా తగ్గించాలని అన్నారు. రైతులు పంటలను తప్పనిసరిగా ఎపి ఎఫ్ఆర్ సైట్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, సాయి కృష్ణ, ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, కోసిగి రహదారికి శంకుస్థాపన

- రూ.5 కోట్లతో పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో రూ.5 కోట్లతో చేపడుతున్న ఎమ్మిగనూరు, మాలపల్లి, కోసిగి రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి శంకుస్థాపన చేశారు. శుక్రవారం రహదారి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దాదాపు 30 ఏళ్ల క్రితం ఈ రహదారిని తన తండ్రి, కీర్తిశేషులు బీవీ మోహన్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. ఈ రహదారి పూర్తయితే రైతులకు పంటల రవాణా మరింత సులభమవుతుందని, వ్యాపారులకు, మార్కెట్ యార్డు కార్యకలాపాలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఆర్అండ్‌బి డిఇఇ కె.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, కర్నూ కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప, పట్టణ నాయకులు మహేష్, విజయలక్ష్మి, కరీముల్లా, గట్టు అల్తాఫ్ రంగస్వామి గౌడ్, అంబేద్కర్, కదిరికోట సాలెం మాబు, శంకర్, కటారి రాజేంద్ర పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎమ్మిగనూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఛైర్మన్, డైరెక్టర్లు, సిబ్బంది సమక్షంలో నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... సహకార బ్యాంకులు ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. బ్యాంకు ఛైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ కె.మిన్నప్ప, టౌన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ బి.నర్సప్ప, టిడిపి పట్టణ అధ్యక్షులు ఎంబి.మహేష్, బ్యాంకు డైరెక్టర్లు భీమేష్, కదిరి కోట సాలెం నవీన్ కుమార్ పాల్గొన్నారు.

లెదర్ సొసైటీ షేర్ హోల్డర్ మృతికి ఎమ్మెల్యే బీవీ నివాళి

లెదర్ సొసైటీ షేర్ హోల్డర్ ఉల్లిద్రి యాగమ్మ మృతికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి నివాళు లర్పించారు. యాగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ... లెదర్ సొసైటీ షేర్ హోల్డర్ యాగమ్మ మృతి చెందడం బాధాకరమని తెలిపారు. షేర్ హోల్డర్లకు న్యాయం జరిగేలా చేస్తానని, సొసైటీకి పూర్వ వైభవం తీసుకొస్తానని తెలిపారు. మల్లెల గ్రూప్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, జై భీమ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సామ్యేల్, అజిత్, టిడిపి పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, అంబేద్కర్, కదిరి కోట సాలెం పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీవీ


చెక్కులు అందజేస్తున్న నాయకులు

సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

- టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప

ప్రజాశక్తి - కౌతాళం

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప తెలిపారు. అనారోగ్యంతో ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన కుటుంబాలకు రూ.4,52,769లను టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప చెక్కులను అందజేశారు. కౌతాళం గ్రామానికి చెందిన ఎడవల్లి కిరణ్ కుమార్‌కు రూ.3,37,069, పొదలకుంట పూజారి మాంతమ్మకు రూ.80 వేల, చూడి కమ్మరి మౌనేష్‌కు రూ.35,700 చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ... రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదన్నారు. దమ్ములదిన్నె సర్పంచి రమేష్ గౌడ్, రవి, కొట్రేష్ గౌడ్, కురుగోడప్ప, శేఖర్, రంగస్వామి, వెంకటరెడ్డి, చూడి ఈరన్న, సిద్ధు, మంజునాథ్, రాజాబాబు, రహిమాన్, సోమన్న, భీమయ్య, కోడిగుడ్ల రామాంజి, పూగ్గి నాగప్ప పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి

ప్రజాశక్తి - ఆదోని

చండీఘడ్‌లో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి చరణ్ దేవ్ ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ... తమ పాఠశాలలో చదివే విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వంగా ఉందని తెలిపారు. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 8వ తేది వరకు చండీఘడ్‌లో జరిగే కబడ్డీ అండర్-14 విభాగంలో 9వ తరగతి విద్యార్థి చరణ్ దేవ్ పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణను అభినందించారు. ఉపాధ్యాయులు జి.వీరచంద్ర యాదవ్, గిడ్డా రెడ్డి, నిర్మల, మహేశ్వరి, శ్రీనివాసులు, శ్రీరాములు, చక్రపాణి, బ్రహ్మానంద రెడ్డి, మధుసూదన్, గోవిందు పాల్గొన్నారు.

'వాట్సాప్ సేవలను వినియోగించుకోండి'

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వాట్సాప్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిడిఒ గీతావాణి సూచించారు. శుక్రవారం ఆస్పరిలోని బస్టాండ్ సమీపంలో ప్రజలకు, చిరు వ్యాపారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ సేవలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి విజయ రాజు పాల్గొన్నారు.

చదువులో రాణిస్తేనే మంచి భవిష్యత్తు

- ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంఇఒ సావిత్రమ్మ

ప్రజాశక్తి - చిప్పగిరి

చదువులో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, బాలికలందరూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాగా చదువుకుని ఉద్యోగాలు సంపాదించాలని ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంఇఒ సావిత్రమ్మ సూచించారు. శుక్రవారం చిప్పగిరి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రికార్డులను, విద్యాబోధన, వసతులను తనిఖీ చేసి, బాలికలతో మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకలకు వెళ్లిన బాలికలు పాఠశాలకు రాకపోవడంతో వారి నివాసాలకు మొబైల్ ద్వారా సమాచారం ఇచ్చి త్వరగా పాఠశాలలకు చేరుకోవాలని సూచించారు. బాలికలందరూ ప్రభుత్వం అందించే వసతులను, సేవలను పొందడమే గాక చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆస్పిరేషనల్ అధికారి లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు పరిశీలించారు. శుక్రవారం స్థానిక శ్రీసుయతీంద్ర విశ్రాంతి నిలయం 200 గదుల సముదాయంపై అదనంగా నిర్మిస్తున్న మరో 200 గదుల సముదాయ పనులు తనిఖీ చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి భారీ సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఈ గదుల నిర్మాణంతో అందుబాటులోకి వచ్చి, భక్తులకు వసతి సౌకర్యాలు అందుబాటులో రానున్నాయి.

బాలకృష్ణ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కౌతాళం

నందమూరి బాలకృష్ణ క్యాలెండర్‌ను టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఎన్‌బికె ఫ్యాన్స్ మండల అధ్యక్షులు రహిమాన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. బాలయ్య అభిమానులు ప్రతి సంవత్సరం కొత్త క్యాలెండర్‌ను ముద్రించి అందజేస్తున్నట్లు తెలిపారు. తిక్కారెడ్డికి క్యాలెండర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. పన్నగ స్వామి, చెన్న బసప్ప, దివాకర్ రెడ్డి, కొట్రేష్ గౌడ్ పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందవరం : ఎంఇఒ కార్యాలయంలో శుక్రవారం ఎంఇఒలు గోవిందు, రఘునాథ్ చేతుల మీదుగా యుటిఎఫ్, పిఆర్‌టియు క్యాలెండర్లు, డైరీలు, అధ్యాపక దర్శినీలను ఆవిష్కరించారు. ఎంఇఒలు గోవిందు, రఘునాథ్ మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు జె.ఎల్లప్ప, పూర్వ జిల్లా కార్యదర్శి దేవపాల్, పిఆర్‌టియు నాయకులు నబి సాహెబ్, శేఖరప్ప, రాజు, అక్బర్ బాషా, జంపాల శేఖర్, వెంకన్న, రాఘవన్, యుటిఎఫ్ మహిళా విభాగం కన్వీనర్ ఎం.ఉమాదేవి, ఎం.నరసన్న, పరమేష్, రాజశేఖర్, విరుపాక్షి, ఈరన్న, మద్దయ్య, ఉమాపతి, లతీఫ్, యూనస్, శాంతల, నాగరాజు, బి.నరసన్న, ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ప్రధానోపాధ్యాయులు ఎమ్‌డి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు విజయశాంతి, పద్మ, గౌతమి, ప్రియదర్శిని, ప్రమీల, రాణి, సిఆర్‌ఎంటిలు ఉరుకుందు, పుల్లన్న పాల్గొన్నారు.

స్థల వివాదం పరిష్కారం పట్ల సన్మానం

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండలోని రెండు ముస్లిం మసీదులకు చెందిన 50 ఏళ్ల నాటి స్థల వివాదం పరిష్కారానికి కృషి చేసిన సిఐ వేణుగోపాల్, నూర్ బాషా మతానికి చెందిన మసీదు నిర్మాణానికి సహకారం అందించిన ఈదుల దేవర బండ సుభాన్‌ను మసీదు పెద్దలు, యువకులు శుక్రవారం సన్మానించారు. రెండు మసీదులకు చెందిన ముస్లింలకు సుభాన్ భోజనం ఏర్పాటు చేశారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని కపటి గ్రామానికి చెందిన నాయక్ ఈరన్న, నాయక్ వీరేష్‌లు గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి శుక్రవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆదోని ప్రభుత్వాస్పత్రికి వెళ్లి మృతదేహాలను సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెబుతూ, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.




శ్రీరామలింగేశ్వర ఆలయంలో వరుస చోరీలు

- దేవదాయ శాఖాధికారుల నిర్లక్ష్యం
- గ్రామస్తుల విమర్శలు

ప్రజాశక్తి - నందవరం

నందవరం మండలం గురజాల గ్రామంలో వెలిసిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో వరుస చోరీలు కలకలం రేపుతున్నాయి. గత నెల క్రితం దేవాలయంలోని మైక్ సెట్ యంపిల్ వైర్ దొంగతనం జరిగింది. గురువారం మైక్ సెట్‌కు సంబంధించి ప్రధాన వైరు దొంగతనం జరిగినట్లు సమాచారం. వైరు దాదాపు రూ.45 వేల విలువ చేస్తుందని గ్రామస్తులు వాపోయారు. వరుస దొంగతనలు జరిగినా దేవదాయ శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. దొంగతనం జరిగిన ప్రతిసారీ ఆలయ ఇఒ, దేవదాయ శాఖాధికారులు రెండు రోజులు హడావిడి చేసి వదిలేస్తారు. అందుకే వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన గుడిలో మాత్రమే సిసి కెమెరాలు పని చేస్తున్నాయని, బయట ఉన్న కెమెరాలు పని చేయకపోవడంతో దొంగలు స్వేచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దొంగతనం గురించి సమాచారం ఇవ్వడానికి ఆలయ ఇఒ, గ్రామస్తులు దేవదాయ శాఖాధికారులకు ఫోన్ చేయగా స్పందించడం లేదని మండిపడుతున్నారు. అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని కోరుతున్నారు.


దేవాలయంలో వైరు కత్తిరించిన దొంగలు

4వ రోజూ నిరవధిక దీక్షలు

- జెఎసి మద్దతు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో నాలుగో రోజూ నిరవధిక దీక్షలు సాగాయి. శుక్రవారం దీక్షల్లో గ్రామానికి చెందిన బీరప్ప, గర్జప, కారుమంచి కూర్చున్నారు. ఈ దీక్షలకు ఆదోని జిల్లా జెఎసి నాయకులు రఘురామయ్య, అశోక్ నంద రెడ్డి, కృష్ణమూర్తి, ఆచారి పాల్గొని సంఘీభావం తెలిపారు. పెద్దహరివాణం మండల సాధన కమిటీ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆదోని జిల్లా జెఎసి నాయకులు మాట్లాడుతూ... ఆదోనిలో దీక్షలు 44వ రోజుకు చేరడానికి పెద్దహరివాణం మండల సాధన కమిటీ సభ్యులే కారణమని తెలిపారు. పెద్దహరివాణం మండలం ప్రకటించి తర్వాత 30 రోజుల్లో ఆదోని-1, ఆదోని-2గా విభజించడం దారుణమని చెప్పారు. పెద్దహరివాణం మండలం సాధించే వరకు అండగా ఉంటామని మద్దతు తెలిపారు. సాయంత్రం రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప దీక్షలకు సంఘీభావం తెలిపారు. సాధన కమిటీ సభ్యులు ఆదినారాయణ రెడ్డి, మెడికల్ నాగరాజ్, గర్జప్ప పాల్గొన్నారు.



దీక్షలో ఆదోని జెఎసి నాయకులు

భూమిపై సర్వ హక్కులు యజమానివే

- ఇన్‌ఛార్జీ సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్
- రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

భూమిపై సర్వ హక్కులు భూమి యజమానికే చెందుతాయని ఆదోని ఇన్‌ఛార్జీ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆరేకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ హక్కుల పత్రాల స్థానంలో రాజముద్రతో నూతనంగా రూపొందించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా అజయ్ కుమార్ పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల భూ హక్కులను భద్రపరిచే ఉద్దేశంతోనే ఈ నూతన పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. నూతన పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా రైతులకు స్పష్టమైన భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రయోజనాలు అందుతాయని చెప్పారు. **కోసిగి** మండలంలోని పల్లెపాడు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు. రైతుల అభివృద్ధి కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన తెలిపారు. సర్పంచి రాజేంద్ర నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి అధ్యక్షతన, తహశీల్దార్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో గ్రామాల్లో ఉన్న రైతులకు గొడవలు పెట్టి కోర్టుల వరకు తిప్పిందని, ఏకపక్ష నిర్ణయంతో రైతులకు సంబంధించిన పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ పెట్టుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అర్హులైన ప్రతి రైతుకూ రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఇప్పటికే 10 గ్రామాల్లో రీ సర్వే పనులు మొదలయ్యాయన్నారు. మరి కొంతమంది రైతులు రీసర్వే పనులను మెచ్చి తమ గ్రామాల్లో సైతం రీసర్వే చేయాలని కోరుతున్నారని అన్నారు. పాత పాసు పుస్తకాలకు బదులు రాజముద్రతో కూడిన పుస్తకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. టిడిపి నాయకులు ముత్తు రెడ్డి, జనసేన లక్ష్మన్న, గోపాల్, నర్సారెడ్డి, జ్ఞానేష్, వక్రాణి వెంకటేశ్వర్లు, హోళగుంద కోసిగయ్య, వీరేష్, రంగారెడ్డి పాల్గొన్నారు. **నందవరం** మండలంలోని మాచాపురం గ్రామంలో ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలీ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. మండలంలో రీసర్వే జరిగిన 10 గ్రామాల రైతులకు 5,602 కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రీసర్వే డిటి మహేష్ తెలిపారు. యువ నాయకులు బడేసాబ్ వలీ, టిడిపి పేట గ్రామ అధ్యక్షులు సామ్యేల్, టిడిపి మాచాపురం అధ్యక్షులు రంజాన్, మాజీ అధ్యక్షులు వెంకటరాముడు, మాబాష పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలం కుందనగుర్తి, కాజీపురం గ్రామాల్లో టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు సర్పంచులు కొండా పురుషోత్తం, రమాదేవి ఆధ్వర్యంలో తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, రెవెన్యూ కార్యదర్శి చంద్ర నాయక్ సమక్షంలో గ్రామసభలు నిర్వహించి పట్టాదారు పాసు పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. బెల్డోన సహకార సంఘం ఛైర్మన్ కొండా రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్, కుందనగుర్తి సర్పంచి కొండా పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి హరిబాబు పాల్గొన్నారు. **ఆస్పరి**లో సర్వే చేసిన గ్రామంలో రాజు ముద్రతో వచ్చిన కొత్తగా పాసు పుస్తకాలను తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, రీ సర్వే డిటి భీమేష్ రైతులకు పంపిణీ చేశారు. మండలంలోని మూడు గ్రామాలకు 1,546 పాసు పుస్తకాలు వచ్చాయని, సర్వర్ అంతరాయం వల్ల శంకర బండ 296 గాను 62, బనవనూరు 894 గాను 50, తురువగల్లు 356 గాను 47 కొత్త పుస్తకాలు పంపిణీ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఆర్ఐ రంగస్వామి, ఎస్ఒ రామాంజనేయులు, విఆర్ఒలు బలరాం, రామాంజనేయులు, మాబు సుభాన్, టిడిపి నాయకులు హనుమంతు రెడ్డి, భీమప్ప, హుస్సేని, నాగేంద్ర, వెంకటేష్, రామలింగడు, శ్రీనివాసులు పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని తోవి, బంటకుంట, సులేకేరి, గోతులదొడ్డి, బాపురం, ఈర్లదిన్నె, మదిరే, పొదలకుంట, లింగాలదిన్నె గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. మండలంలో రీసర్వే జరిగిన గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, మండల సర్వేయర్ బసవరాజు, ఆర్ఐ తిక్క స్వామి, కూటమి నాయకులు శంకర్, నాగేంద్రప్ప, ఎంపిటిసి మూకన్న పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలం ఖగ్గల్లు గ్రామంలో తహశీల్దార్ కె.రమాదేవి 312, బసాపురం 52 గ్రామంలో ఆర్ఐ జనార్ధన్ రావు 491, కలుదేవకుంటలో డిప్యూటీ తహశీల్దార్ సరస్వతి 547, పరమాన్ దొడ్డి గ్రామంలో సీనియర్ అసిస్టెంట్ జయరామిరెడ్డి, కాచాపురం గ్రామంలో డిప్యూటీ తహశీల్దార్ గురురాజ రావు 123 పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే రాంపురం గ్రామంలో 52 బసాపురం గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను భీమారెడ్డితో కలిసి కాచాపురం సర్పంచి జయమ్మ పంపిణీ చేశారు.


ఆదోనిలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అజయ్ కుమార్


కోసిగి


ఆస్పరి


కౌతాళం


మంత్రాలయం


నందవరం


చిప్పగిరి

చర్చి నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం : నందవరం మండలం హాలహర్వి గ్రామంలో నిర్మిస్తున్న చర్చికి రూ.10 వేల విరాళం అందించినట్లు జైభీమ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ తెలిపారు. మండలంలోని సూగూరు గ్రామానికి చెందిన హనుమన్న నూతన సంవత్సరం సందర్భంగా హాలహర్వికి వెళ్లి సంఘ పెద్దలు జి.ఇమ్మానుయేలు, ఎం.రాజు, మీనిగా ముక్కరన్న, సక్కరి ఏసు, జి.జయరాజు, ఎం.భూషణంకు నగదు అందజేశారు. అనంతరం సంఘ పెద్దలు శాలువా, పూలమాలతో సన్మానించారు. హాలహర్వి గ్రామస్తులు మణి కుమార్, ఎర్రన్న, ఆనంద్ బాబు, ఈరన్న, ఎంపిటిసి దావీదు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి

- వైసిపి రాష్ట్ర కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - నందవరం


బహుమతులు అందజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

మండలంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నందవరం గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. గ్రామీణ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు సాగాయి. టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన నందవరం ఎంఎ-11 జట్టుకు రూ.25 వేలను జగన్ మోహన్ రెడ్డి అందజేశారు. రన్నర్‌గా నిలిచిన గట్స్ అండ్ గ్లోరీ జట్టుకు రూ.15 వేలను గడ్డం నారాయణ రెడ్డి అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహిస్తామని జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. టోర్నమెంట్‌కు సహకరించిన నిర్వాహకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, క్రీడాభిమానులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నిఖిల్ చక్రవర్తి, చుక్కా మల్లేష్, బుజ్జిబాబు, శవాల శాంతి రాజు, బుకిట్ల బసవరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కడిమెట్ల గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా కబడ్డీ టోర్నమెంట్‌ను వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు. ఎంపిపి కేశన్న, కడిమెట్ల శ్రీనివాస్ రెడ్డి, నాగభూషణంరెడ్డి, ప్రభుదాస్, దుబ్బన్న పాల్గొన్నారు.

సోదరభావంతో జీవించాలి

- బహుమతుల ప్రదానంలో వైద్యులు

ప్రజాశక్తి - ఆదోని

సమాజంలో ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల సోదరభావం కలిగి కలిసిమెలిసి జీవించడం అలవర్చుకోవాలని ప్రముఖ చైల్డ్ స్పెషలిస్టులు కిరణ్ కుమార్, ఆదిత్య కుమార్ తెలిపారు. సిఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చిలో పాస్టర్ దేవదానం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. గెలుపొందిన వారికి వైద్య దంపతులు బహుమతులు ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ... ఆటపాటల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు. తరచూ ఆటల పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఆదిత్య నర్సింగ్ హోమ్ గైనిక్ డాక్టర్ తనుశ్రీ, సాషా నర్సింగ్ హోమ్ గైనిక్ డాక్టర్ రేష్మ, సంఘ పెద్దలు జాన్ బాబు, అజయ్, తాయప్ప, ప్రేమ్ కుమార్, ఏసోబు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు

ప్రజాశక్తి
శనివారం 03 జనవరి 2026 7
నంద్యాల



ప్రభుత్వ సంక్షేమ పథకాలపై

ప్రజల సంతృప్తి స్థాయిని పెంచండి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పర్ పర్సెప్షన్) ఈ నెలలో 80 శాతానికి పైగా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా సానుకూల అవగాహన పెంపు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, రైల్వే లెవెల్ క్రాసింగ్స్ సమస్యలు, ఏపీటో సేస్‌కు సంబంధించిన డాక్యుమెంట్ అప్లోడ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్‌తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చేసి, ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ నెలలో ప్రజల సంతృప్తి 80 శాతానికి పైగా నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపడతామని తెలిపారు. పబ్లిక్ పర్సెప్షన్ మెరుగుపర్చే చర్యల్లో భాగంగా, బేతంచర్ల మండలంలోని మద్దిలేటి స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించి, సౌకర్యవంతమైన దైవ దర్శనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదే విధంగా ప్రసాద నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా భక్తుల ప్రమాణాలకు అనుగుణంగా అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఎఫ్ - క్రైన్ పిటిషన్ల పరిష్కారంలో డిజిటల్ అసిస్టెంట్లకు మరింత అవగాహన కల్పించి, ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాలను జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు కట్టుబడి అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి, జెసి కార్తీక్

జైన్ పరిశ్రమ ప్రారంభానికి ముందడుగు

- జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జూపాడుబంగ్లా మండలం తంగడంచ గ్రామపరిధిలో ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించి పరిశ్రమ ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జి.రాజకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్‌లో జైన్ ఇరిగేషన్ సంస్థ ఉత్పత్తి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష చేశారు. పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువ రాజ్ మాట్లాడుతూ సుమారు 623.40 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థలో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల తయారీతో పాటు ఫ్రూట్ జ్యూస్ పరిశ్రమ పనులు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అత్యవసర ప్రాతిపదికన సమకూర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నుండి సుమారు 17 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా 0.155 టీఎంసీ నీటి సరఫరా కోసం అవసరమైన అంచనా వేసిన రూ.15 కోట్లను జైన్ ఇరిగేషన్ సంస్థే భరిస్తుందని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. నందికొట్కూరు నుంచి ఓర్వకల్లు పరిశ్రమల హబ్‌కు వెళ్లే పైప్‌లైన్ ద్వారా నందికొట్కూరు ప్రాంతం నుండి జైన్ పరిశ్రమకు నీటిని డ్రా చేసేందుకు అవకాశాలపై సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని సూచించారు. జైన్ ఇరిగేషన్ సంస్థకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు 133 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలలలోపు సంస్థకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు. కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ... జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ ప్రతాప్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహబూబ్ బాషా, జైన్ ఇరిగేషన్ సంస్థ ప్రతినిధి మౌలాలితో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం సాధిస్తూ పనులను వేగవంతం చేసి, మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ప్రిన్సిపల్ సెక్రెటరీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

అఖిలపక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - నంద్యాల

ఆంధ్రప్రదేశ్‌లో104 వాహనాన్ని నిర్వహిస్తున్న భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తీరును నిరసిస్తూ తాము చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలపాలని శుక్రవారం అఖిలపక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఆంధ్రప్రదేశ్లో 104 కాంట్రాక్టు దక్కించుకున్నప్పటి నుండి ఈ ఏడు నెలల్లో కార్మికులను పూర్తిగా దోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నదని, గత యాజమాన్యం ఇచ్చిన చివరి నెల వేతనం కొనసాగించాల్సిన బాధ్యత విస్మరించి ఆ జీతాల్లో కోతలు విధించి కార్మిక చట్ట ప్రకారం ఉద్యోగులకు అందాల్సిన క్యాజువల్ లీవ్లను పూర్తిగా రద్దు చేసింది. నిబంధనల ప్రకారం ఉండాల్సిన సిబ్బందిని తగ్గించి వేసింది. ఈ కారణాల వలన కార్మికులలో అసంతృప్తి పెరుగుతున్నది. తగ్గించిన వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు టౌన్ అధ్యక్ష కార్యదర్శులు కెఎండి గౌసు, పి.వెంకట్ లింగం, సిఐటియు సీనియర్ నాయకులు తోట మద్దులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, 108 నాయకులు పదిమంది పాల్గొని 104 వాళ్లకు మద్దతు తెలిపారు. 104 ఉద్యోగులు చేసే పోరాటాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

వైసిపి ప్రభుత్వ పాపాలకు రైతులు బలి

- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి
ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

ఐదేళ్ల జగన్ పాలనలో భూములున్న పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు రీ సర్వే కంటి మీద కునుకు లేకుండా చేసిందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో భూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పేదల భూములను తాకట్టు పెట్టాలని చూసిందని, ప్రజలు వైసీపీకి అధికారం లేకుండా చేశారన్నారు. భూములపై జగన్ ఫోటోలు, పార్టీ ముద్రలు ముద్రించి రైతులను అపహాస్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. జెసి మాట్లాడుతూ ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పాసుపుస్తకాల పంపిణీలో తప్పులు ఉంటే రైతులు అధికారుల దష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. నంద్యాల జిల్లాకు 52019 పాస్ పుస్తకాలు వచ్చాయన్నారు. శ్రీశైలం నియోజకవర్గానికి 7788, బండి ఆత్మకూరు మండలానికి 3640 పాసు పుస్తకాలు మంజూరయ్యారన్నారు. ఏ.కోడూరు గ్రామానికి 1258 పాసు పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. కెసి కెనాల్ ప్రాజెక్టు అధ్యక్షుడు బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు లాయర్ కష్ణా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగంగ డైరెక్టర్ మనోహర్ చౌదరి, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, ఏపీఓ వసుధ, ఎంఈఓ మోహన్ రెడ్డి, మండల సర్వేయర్ నాగ ప్రసాద్,ఆర్ ఐ నరసింహులు, వీ ఆర్ ఓ లు,టిడిపి నాయకులు వడ్డు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శివకుమార్, పాలెం లింగారెడ్డి, పాల శంకర్, కడమలకాల్వ పాపయ్య, వెంగళరెడ్డి పేట శివయ్య, శ్రీను, మురళి, బుల్లెట్ రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్న జెసి, ఎమ్మెల్యే

వ్యకాస జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- 9,10వ తేదీలలో పాములపాడులో జిల్లా మహాసభ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.కర్ణ, శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఎం.రంగస్వామి, కార్యదర్శి గోపాల్‌రావు, సహాయ కార్యదర్శి రంగన్న పిలుపునిచ్చారు. పాములపాడు మండలంలో జనవరి 9,10 తేదీలలో జరుగుతున్నాయని జయప్రదం కావడానికి మీ సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.కర్ణ, శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఎం.రంగస్వామి, కార్యదర్శి గోపాల్ రావు, సహాయ కార్యదర్శి రంగన్న, గ్రామ ప్రజలతో కలిసి శుక్రవారం జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడు లో భూస్వామ్య కుటుంబంలో జన్మించి నిత్యం బడుగు బలహీన వర్గాలు కష్ట జీవులు, పేదల కొరకు వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. కూలి రేట్లు పెంచాలని, ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి పేదలకు వేల ఎకరాలు పంచిన ఘనత ఈ సంఘానికి ఉంది అని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లో పార్లమెంటులో వామపక్షాల బలంతో చట్టం చేశామన్నారు. 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నామని ఒకటి రెండు అంశాలు అమలు చేసి మొత్తం చట్టాన్ని సవరించారని తెలిపారు. వ్యవసాయ పనులు తగ్గిపోవడం వలన అనేక ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని అందుకు జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు వేతనం రూ.600 ఇవ్వాలని జాబు కార్డు లేని వారికి వెంటనే జాబ్ కార్డు మంజూరు చేయాలని, పాత చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేరళ పేదరికం లేని రాష్ట్రంలో దేశంలో ఆదర్శంగా నిలిచిందని ఆ విధంగా మన రాష్ట్రంలో పేదరికంను నిర్మూలించాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ అంశాలపై మహాసభలో జిల్లా నాయకత్వం చర్చించి భవిష్యత్తులో కార్యాచరణ రూపొందిస్తారని అందుకు ఎర్రజెండా చేసే ఆందోళన పోరాటాలకు కుల, మతాలకు, వర్గాలకు రాజకీయాలకు అతీతంగా అందరం ఈ చట్టాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు


మంత్రి బీసీ సహకారంతో దేవస్థానం అభివృద్ధి

- యాగంటి దేవస్థానం పాలక మండలి సభ్యుడు నల్లమేకల రామశేఖర్ యాదవ్



ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామని దేవస్థానం పాలకమండలి సభ్యుడు నల్లమేకల రామశేఖర్ యాదవ్ తెలిపారు. యాగంటి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా శనివారం ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆశీస్సులతో యాగంటి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, టిడిపి నాయకులు సంగు శంకేశ్వర రెడ్డి, బత్తుల నారాయణరెడ్డిల సహకారంతో దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

మంత్రి బీసీ సహకారంతో అభివృద్ధి : పి.శ్రీరాములు



బనగానపల్లె రూరల్ : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సహకారంతో యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దేవస్థానం పాలకమండలి సభ్యుడు పి.శ్రీరాములు తెలిపారు. యాగంటి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా శనివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పి.శ్రీరాములు ప్రజాశక్తితో మాట్లాడారు. తనపై నమ్మకంతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

విత్తన శుద్ధి కేంద్రాలు, ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణ శివారులోని విత్తన శుద్ధి కేంద్రాలను, ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావుతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. భవ్య సీడ్స్‌లో ఆకస్మిక తనిఖీ చేసి హెచ్‌టి కాటన్ టెస్ట్‌లు నిర్వహించి నెగిటివ్‌గా నిర్ధారించారు. విత్తన శుద్ధి కేంద్రాలు నిర్వహిస్తున్న రిజిస్టర్లు తనిఖీ చేశారు. సుధీ రాఘవేంద్ర ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, పలు పత్రాలు, యూరియా నిల్వలు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ యూరియా ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



హెచ్‌టి కాటన్ టెస్టులు చేస్తున్న డిఏఒ వెంకటేశ్వర్లు

శిథిలావస్థలో నరసింహ స్వామి ఆలయం

- ధూప, దీప నైవేద్యాలు కరువు
- ఆలయాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తుల మొర

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ప్రాంతంలో సుమారు 300 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన వలచ నరసింహ స్వామి ఆలయం తీవ్ర నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఆలయంలో ధూప దీప నైవేద్యాలు కరువయ్యాయి. స్వామి వారి ఆలయాన్ని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. వివరాలు.. ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామంలో ఉన్న ప్రాచీన వలచ నరసింహ స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. సరైన సంరక్షణ లేకపోవడంతో ఆలయ గోడల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. ఒంగిపోయిన స్తంభాలు, కూలిపోయిన పై కప్పులతో స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేవాలయ పరిసరాల్లోని చుట్టుపక్కల చెట్లు, పొదలు ఆలయాన్ని కప్పేసి భక్తులకు ప్రమాదకర పరిస్థితిని కలిగిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఆలయంపై ఎండోమెంట్ శాఖ అధికారులు గానీ నంద్యాల జిల్లా పరిపాలన అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల భక్తుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తుంది. శ్రీ వలచ నరసింహ స్వామికి అంకితమైన ఈ ఆలయం 17వ శతాబ్దం ప్రారంభంలో సుమారు 300 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగి, ఆళ్లగడ్డ తాలూకా పరిధిలోని అనేక గ్రామాల నుంచి భక్తులు దర్శించుకునే ప్రముఖ విశ్వాస కేంద్రంగా నిలిచింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలయాన్ని తక్షణమే పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి, పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని భక్తులు కోరుతున్నారు.



శిథిలమైన ఆలయం



పడిపోయిన గోడలు

ప్రజల కోసం పోరాడే పత్రిక ప్రజాశక్తి : ఎమ్మెల్యే

ప్రజాశక్రి-ప్యాపిలి

ప్రజల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి అని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను డోన్ పట్టణంలోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పత్రికగా పేరుగాంచిందన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ విధానాలు, అవినీతి, సామాజిక సమస్యలపై వాస్తవాలను ప్రజలకు చేరవేస్తుందన్నారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాశక్తి డెస్క్ ఇన్‌చార్జ్ చంద్రయ్య, విలేకరి గఫూర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

నిబద్ధతకు మారుపేరు ప్రజాశక్తి జర్నలిజం : ఎపి సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి

నిబద్ధత మారుపేరుగా ప్రజాశక్తి జర్నలిజం నిలుస్తోందని ఎపి సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన స్వగృహంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక ఎల్లప్పుడూ శ్రామిక ప్రజల సమస్యలను, గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజల కష్టాలను వెలుగులోకి తెస్తుందన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతిని ఎండగడుతుందన్నారు. ప్రభుత్వ విధానాలపై నిష్పాక్షిక విశ్లేషణలను అందిస్తూ బాధ్యతాయుతమైన జర్నలిజానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో యువ కిశోరం గౌతం కుమార్ రెడ్డి, ప్రజాశక్తి డెస్క్ ఇన్చార్జి చంద్రయ్య, విలేఖరి గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి

నేడు యాగంటి దేవస్థానం చైర్మన్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బండి మౌళీశ్వర రెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహాధికారి పాండురంగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం చైర్మన్‌గా బండి మౌళీశ్వర రెడ్డి, పాలకమండలి సభ్యులుగా నల్లమేకల రామశేఖర్, పి.శ్రీరాములు, టి.తిరుమలయ్య, జె.సురేష్, ఏ.రాజేష్, ఎం.జయలలిత, బి.సువర్ణ, ఎస్.మంజులాదేవి, ఎం.సుశీలమ్మలు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రానున్నట్లు చెప్పారు.

ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి : బండి మౌళీశ్వర రెడ్డి

యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న బండి మౌళీశ్వర రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, నందమూరి అభిమానులు ప్రమాణ స్వీకారోత్సవానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో దేవస్థానాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో చైర్మన్ పదవిని మంత్రి బీసీ ఇచ్చారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవస్థానాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు.



చైర్మన్
బండి మౌళీశ్వర రెడ్డి



ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక ప్రజాశక్తి

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక ప్రజాశక్తి అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆవిష్కరించారు. అనంతరం ప్రజాశక్తి క్యాలెండర్ను తాలూకా టిడిపి యువ నాయకులు భార్గవ రామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఇంచార్జి మల్లికార్జునరావు, ఆళ్లగడ్డ విలేకరి నిజాముద్దీన్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, సొసైటీ అధ్యక్షులు నర్సిపల్లి మహబూబ్ భాష, అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భూమా అభిమాని చక్రి పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న భార్గవ్ రామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డి

ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందాలి : జనసేన

ప్రజాశక్తి - శిరివెళ్ళ

ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం ప్రజాశక్తి క్యాలెండర్‌ను జనసేన నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆలమూరు గౌస్, పెసరాయి చాంద్ బాషా, పఠాన్ ఇబ్రహీం ఖాన్, తలారి పెద్ద బాలయ్య, తేజో నాథ్ (తేజ), సి మధు, పోల నాగరాజు శెట్టి, షేక్ మాలి బాషా, షేక్ ఖాజా, ప్రజాశక్తి విలేకరి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు



హస్మి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఘనంగా సప్దర్ హస్మి వర్ధంతి

ప్రజాశక్తి - నంద్యాల

ప్రజా కళాకారుడు సప్దర్ హష్మి 37వ వర్ధంతి సంస్మరణ సభ శుక్రవారం సప్దర్ హష్మి ప్రజా చైతన్య కళావేదిక అధ్యక్షులు చిన్న బాల హుసేని అధ్యక్షతన నిర్వహించారు. కళాకారులు సప్దర్ హష్మి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళ్లులర్పించారు. జనవిజ్ఞాన వేదిక నాయకుడు రామరాజు, ప్రముఖ న్యాయవాది మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి శంకరయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలపై హాలో బోల్ వీధి నాటకం ప్రదర్శిస్తున్న సమయంలో గుండాలు సప్దర్ హష్మిని హత్య చేశారన్నారు.ప్రజా సమస్యల కోసం 4వేల నాటకాలను ఆయన ప్రదర్శించారని, ప్రజల కోసమే జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచే బాధ్యత కళాకారులపై ఉందన్నారు. కార్యక్రమంలో కళాకారులు సుధాకర్, రమణ, నరసింహులు, నారాయణ, రామ్మూర్తి, సురేష్, బాలా గౌడ్, వీర సేన, భాస్కరు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు కీలకం : కమిషనర్

ప్రజాశక్తి - బేతంచర్ల : బేతంచెర్ల నగర పంచాయతీ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల సేవలు చాలా కీలకమని నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ అన్నారు. బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కార్మికులందరికీ క్యారీ బ్యాగులను అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పంచాయతీలో తాగునీటి సరఫరా, వీధిలైట్లు, పారిశుధ్య పనులు నిర్వహించడంలో కార్మికులు తప్పనిసరిగా చొరవ చూపించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ అసిస్టెంట్ మధు తేజ, ఏఈ మధు, పాశుద్ధ కార్మికులు రామసుబ్బయ్య, రంగడు, మరియమ్మ, వెంకటలక్ష్మి, పద్మావతి, లక్ష్మీదేవి, సులోచన, ఎల్లమ్మ రామాంజనేయులు, నాగన్న శివలక్ష్మి, శివమ్మ మద్దమ్మ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు పట్టణంలోని నీలి షికారి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గ భవాని మాత దేవాలయానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డిలు శుక్రవారం భూమి పూజ



భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర తదితరులు

చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఐను కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

కోవెలకుంట్ల సిఐ హనుమంత నాయక్‌ను శుక్రవారం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నవీన్, టౌన్ అధ్యక్షులు ఏ రమేష్ మాదిగ, ఎంఎంఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు దండు రాముసుబ్బయ్య, రాష్ట్ర స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల ఓబులేసులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగేవారు జ్యోతి విద్యానికేతన్ చైర్మన్ సవితనాథ్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డిలకు సన్మానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టిడిపి తాలూకా యువ నాయకులు భార్గవరామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డిలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్ద ఎత్తున పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, భూమా అభిమాని మదర్ పల్లి చక్రవర్తి (చక్రి) ఎమ్మెల్యే అఖిలప్రియ, భార్గవ్ రామ్ నాయుడు, భూమా జగద్విఖ్యాత్ రెడ్డిని గజమాలతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.



గజమాలతో సత్కరిస్తున్న చక్రి

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని ఆర్‌టిసి డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను డిపిటిఓ రజియా సుల్తానా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడంతోపాటు రోడ్డు సేఫ్టీ సంకేతాలు, యాక్సిడెంట్ అయితే ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ మాసోత్సవాలు ఈ నెల 31వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా, ఆర్టీఓ రవి శంకర్ నాయక్, డిపో మేనేజర్ మాధవీ లత తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి** : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఆర్టీసీ డిపో మేనేజర్ ఎంవి చలపతి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా



మాట్లాడుతున్న దృశ్యం

విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'శిక్షణతో భద్రత-సాంకేతికత ద్వారా పరివర్తన' నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పరిమితికి మించి వాహనాలలో లోడింగ్ వేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్టు తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ మమత, ఎంఈఓలు రఘు నాయక్, ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. **బనగానపల్లె** : డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని బనగానపల్లె రూరల్ సీఐ ఎం.మంజునాథ రెడ్డి, ఎస్సై దుగ్గిరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలోని గ్యారేజీలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా ప్రమాద రహిత డ్రైవింగ్, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షిత పద్ధతులపై అవగాహన కార్యక్రమం డిపో మేనేజర్ ఎం.శశి భూషణ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డ్రైవర్లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్మకూర్** : ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏ.సత్యనారాయణ రెడ్డి తెలిపారు. కరివేన గ్రామ డిపాల్ పాఠశాలలో జరిగిన రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఆయన విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్‌లో శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో న్యాయమూర్తులు కేక్ కట్ చేశారు. ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజా, జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్‌తో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి హోమ్ స్టే

- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి, పర్యాటకులకు బడ్జెట్-ఫ్రెండ్లీ వసతిని అందించడానికి హోమ్ స్టే, బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈ విధానంలో పర్యాటకులకు హోటల్‌లో కాకుండా స్థానిక ప్రజలతో కలిసి, సొంత ఇంటిలో ఉన్న అనుభూతిని కల్పించనున్నట్లు చెప్పారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన, పరిశుభ్రమైన వసతిని అందిస్తారన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రంలోని హెరిటేజ్, గ్రామీణ, గిరిజన, దేవాలయ, నేచర్ టూరిజం, మొదలగు పర్యాటక రంగాలను అభివృద్ధి చేస్తామన్నారు. హోమ్ స్టే, బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్‌లను ఏర్పాటు చేయాలనుకొనే యజమానులకు పర్యాటక శాఖ కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. యజమానులు తమ ఇంటిలో కనీసం ఒక గది నుండి



గరిష్టంగా ఆరు గదుల వరకు పర్యాటకులకు అద్దెకు ఇవ్వచ్చన్నారు. యజమాని తప్పనిసరిగా ఆ ప్రాంగణంలోనే నివసిస్తూ ఉండాలన్నారు. పర్యాటకులకు సౌకర్యాలు పరిశుభ్రమైన వాతావరణం, సురక్షిత తాగునీరు వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. హోమ్ స్టే యజమానులు పర్యాటక శాఖలో లేదా http://homestays.staging. ap. gov.in లో నమోదు చేసుకోవాలని, రిజిస్టర్ చేసుకున్న యజమానులకు పర్యాటక శాఖ తరఫున రాయితీలు, ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. విద్యుత్, వాటర్ ట్యాక్స్, ఇంటి పన్ను, మొదలగు వాటిలో సాధారణ వినియోగదారుడు చెల్లించే విధంగా రాయితీలు అందిస్తారన్నారు. ఆసక్తి గల యజమానులు ఏపీ పర్యాటక శాఖ అధికారిక వెబ్ సైట్‌ను సందర్శించి లేదా కలెక్టరేట్ నందు ఉన్న జిల్లా టూరిజం కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ఫారం పొందవచ్చన్నారు. దరఖాస్తుకు గుర్తింపు, చిరునామా రుజువు, ఆధార్, మెయిల్ వంటివి అవసరమని, మరిన్ని వివరాల కోసం సెల్ 82970 98022ను, లేదా నంద్యాల జిల్లా టూరిజం కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెలుగోడు

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వేల్పనూరులోని తన సగృహంలో ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఆయా శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. మరికొన్నింటిని ఆన్లైన్ చేయించి ప్రాధాన్యత దృష్ట్యా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. **నందికొట్కూరు టౌన్** : నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామంలో శుక్రవారం ప్రజా



ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజల నుండి వినతులు స్వీకరించారు. తక్షణమే ఆయా సమస్యలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ జారీచేశారు.

ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ పట్టణంలోని ఏకలవ్య నగర్‌లో గత 50 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న పేదలకు ప్రత్యామ్నాయంగా స్థలాలను చూపి ఖాళీ చేయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, పట్టణ నాయకులు జి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ అధికారులు పట్టణంలోని ఏకలవ్య నగర్‌లో గత 50 సంవత్సరాల నుంచి ఉంటున్న ఎరుకలి వారిని ఎలాంటి ముందస్తు ఉత్తర్వులు ఇవ్వకుండా జెసిబితో కొట్టాలను ఖాళీ చేయించే ప్రయత్నం చేయడంతో సిపిఎంగా పేదలతో కలిసి అడ్డుకున్నారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ పేదలు ఉంటున్న ఇళ్లకు కరెంటు బిల్లులన్నీ ఉన్నాయని, అయినా ఇక్కడ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించాలని, లేకుంటే కోటి రూపాయలు బడ్జెట్ వెనక్కి పోతుందంటూ పేదల కడుపు కొట్టాలని చూడడం తగదన్నారు. స్థలాలు అనేకం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుంటున్నా మున్సిపల్ అధికారులు పట్టనట్లు ఉండడం దారుణమన్నారు. పట్టణంలో అనేక మున్సిపాలిటీ స్థలాలు ఉన్నాయని, ఆ



ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

స్థలాలలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలను సమీకరించి సిపిఎంగా మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

సాగునీటి సమస్య పరిష్కారం

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - రుద్రవరం

తెలుగు గంగ ప్రాజెక్టు కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ తన అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి విధుల్లో చేరిన వెంటనే రైతుల సాగునీటి కష్టాలను తీర్చి తన ప్రత్యేకతను చాటుకున్నారు. గతేడాది నవంబర్ 2 నుండి డిసెంబర్ 26 వరకు ఆయన సెలవులో ఉన్న సమయంలో జవహర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో తెలుగు గంగ 22వ విభాగంలోని 4.700 కిలోమీటరు నుండి 5.500 కిలోమీటరు మధ్య కాల్వకు గండి పడింది. అధికారులు తాత్కాలికంగా ఇసుక సంచులతో ఆ గండిని పూడ్చినప్పటికీ, నీరు సక్రమంగా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సెలవు ముగిసి విధుల్లో చేరిన వెంటనే తెలుగు గంగ కార్యనిర్వాక ఇంజనీర్ మురళీకృష్ణ స్వయంగా 22వ విభాగం ప్రాంతాన్ని పరిశీలించి, 5.500 కిలోమీటరు తర్వాత నీరు కిందికి వెళ్లకుండా కొందరు అడ్డుగా పెట్టిన రేకులు, చెక్కలు, రాళ్లను గుర్తించారు. వెంటనే సహాయక, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, లస్కర్ల సహాయంతో కాల్వ వెంట ఉన్న ఆ అడ్డంకులన్నింటినీ తొలగింపజేసి కింది భూములకు నీరు చేరేలా చర్యలు తీసుకున్నారు. అలాగే 29వ విభాగం రైతుల విన్నపం మేరకు పై అధికారులతో మాట్లాడి నీటి విడుదలను పెంచి చివరి భూముల వరకు నీరు అందేలా చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేసిన మురళీకృష్ణ పనితీరుపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇటువంటి అధికారులు ఉంటే తమకు సాగునీటి కష్టాలు ఉండవని సంతోషం వ్యక్తం చేశారు.

గండి పడిన చోట మరమ్మతులు చేస్తున్న అధికారులు





గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఆలయ అధికారులు, భక్తులు

శ్రీశైలంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలంలో దేవస్థానం స్వామి అమ్మవార్లకు గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ మహాద్వారం నుండి మొదలైన గిరి ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో గిరి ప్రదక్షిణ ముగిసింది.

అమ్మవారికి లక్షకుంకుమార్చన : శ్రీశైలం క్షేత్రంలో అమ్మవారికి లక్షకుంకుమార్చన నిర్వహించారు. 15 మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరిపించుకున్నారు.

స్వామి అమ్మవార్లకి పల్లకీ, ఊయల సేవ : దేవస్థానంలో స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. అలాగే అర్చక స్వాములు ఊయల సేవను జరిపించారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - పాములపాడు

మండల పరిధిలోని కృష్ణరావుపేట గ్రామానికి చెందిన బోల్లు మహేష్ (35) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తిరుపాలు తెలిపారు. మహేష్ 2 నెలల నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ తీసుకున్నా బాగు కాకపోవడంతో మనస్తాపం చెంది ఉరేసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం మండలంలోని కొనిదేడు-ఆలమూరు గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాలు.. కొనిదేడు గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి (64) పొలం పనుల నిమిత్తం వెళ్లేందుకు రహదారి దాటుతుండగా ఆలమూరు నుండి పాణ్యంకు బైక్‌పై వస్తున్న వ్యక్తి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడదాం

ప్రజాశక్తి - మహానంది

గ్రామాల అభివృద్ధికి పాటుపడదామని మండల ఉపాధ్యక్షురాలు కుంచపు లక్ష్మీ నరసమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ రామ సుబ్బయ్య, విఆర్ఓ అక్బర్, విద్యాకమిటీ కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, గ్రామ పెద్దలు వెంకట సుబ్బయ్య, మండల జనసేన పార్టీ నాయకులు కాకర్ల శివ, వడ్డే శ్రీను, మారెడ్డి వెంకటేశ్వర్లు, కాకర్ల రామకృష?, చందు, మిద్దె నాగేషు, మహేంద్ర పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే



పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జయసూర్య పేర్కొన్నారు. శుక్రవారం నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో రైతుల భూమి యాజమాన్యపు హక్కు పత్రం, పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ నాగజ్యోతి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, తహసిల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ నవీన్, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, మోహన్ రెడ్డి, హరీష్ రెడ్డి, పోలీస్ రంగస్వామి, సాలె మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ** : మండలంలోని అహోబిలంలో రైతులకు కొత్త భూహక్కు పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రచారం కోసం పాస్ పుస్తకాలపై, సర్వే రాళ్లపై తన బొమ్మను వేయించుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. అహోబిలంలో ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య ఉందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆమె సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, మండల



మహానందిలో..

తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి మండల అధ్యక్షులు శీలం హరి కుమార్ రెడ్డి, వెంకట శివారెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు, లాయర్ అంజి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం** : పాణ్యం మండలంలోని గోరుకల్లు గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి 320 మంది రైతులకు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు రవికుమార్, ఆర్ఐ రాము, వీఆర్వో రంగన్న, రైతులు పాల్గొన్నారు. అలాగే పాణ్యం గ్రామంలో రీ సర్వే కార్యక్రమాన్ని డీటీ శివారెడ్డి ,మండల సర్వేయర్ నాగరాజు ప్రారంభించారు.టిడిపి నాయకులు రంగ రమేష్, గ్యాంగ్ గోపాల్ పాల్గొన్నారు. **గోస్పాడు** : మండలంలోని కానాలపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను తహశీల్దార్ షేక్ మొహిద్దీన్ పంపిణీ చేశారు. ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, వీఆర్వో గోపాల్, రైతులు పాల్గొన్నారు. **సిరివెళ్ల** : సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో రైతులకు పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి శకుంతలమ్మ, తహసిల్దార్ విజయశ్రీ, కేంద్ర సహకార సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. **అవుకు** : అవుకు మండలంలోని నిచ్చెన మెట్ల గ్రామంలో నూతన రైతు పాస్ పుస్తకాలను రైతులకు తహశీల్దార్ మల్లికార్జునరెడ్డి పంపిణీ చేశారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల** : కొలిమిగుండ్లలోని శ్రీ లలిత సుందరేశ్వర స్వామి దేవస్థానంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను డిప్యూటీ తహశీల్దారు సాయి విశ్వ తేజ పంపిణీ చేశారు. ప్రెసిడెంట్ జినుగు శివ రాముడు, విఆర్వోలు శివ ప్రసాద్ రెడ్డి. రమ్య భార్గవి. టీడీపి మండల నాయకులు శివరామిరెడ్డి, మాజీ విఆర్వో పేరం సత్య నారాయణ రెడ్డి, నంద్యాల చంద్రశేఖర్ రెడ్డి, గూడూరు నాగేశ్వర్ రెడ్డి, గూలి రామచంద్ర రెడ్డి, గూడూరు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. **చాగలమర్రి** : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాష తెలియజేసారు. స్థానిక పాత గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో తహసీల్దారు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ గ్రామసభ నిర్వహించారు. అనంతరం పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర మాంసమాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ముల్లా అజీం,ఆర్ఐ అబ్దుల్ సత్తార్, టిఎన్‌టియూసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, కొలిమి షరీఫ్, సుబ్బారావు, కరిముల్లా, విఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు. **మహానంది** : మండలంలోని గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురంలో రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను డిప్యూటీ తహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కన్వీనర్ కంచర్ల శివ, నాగేశ్వరరావు,భాష్యం రాముడు గౌడ్, వీఆర్వో వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు. **ఆత్మకూర్** : ఆత్మకూరు మండలం కృష్ణాపురం గ్రామంలో 432 మంది రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు తాసిల్దార్ రత్న రాధిక పంపిణీ చేశారు. టిడిపి నాయకులు జెట్టి వేణుగోపాల్ రవీంద్రబాబు. సింగల్ విండో అధ్యక్షుడు సహబుద్దీన్. శివ ప్రసాద్ రెడ్డి నబి తదితరులు పాల్గొన్నారు.



కొలిమిగుండ్లలో..



చాగలమర్రిలో..



శిరివెళ్లలో..



కమ్ముకున్న పొగమంచు

- వాహనదారులకు కష్టాలు

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని సంజామల నుంచి పేరుసోముల వరకు తెల్లవారుజామున 5.30 నిమిషాల నుంచి ఉదయం 7:45 వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడడం లేదని, లైట్లు వేసినా దగ్గరికి వచ్చేంతవరకు కనపడడం లేదని వానదారులు నాగయ్య, కొండారెడ్డి తెలిపారు. గత రెండు రోజులుగా పొగ మంచు దట్టంగా పడుతుండడంతో ఊటిని తలపిస్తోంది.

నిధుల మళ్లింపు పట్ల విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం సమీపంలో కొత్తగా ఏర్పడిన ప్రైవేటు వెంచర్‌లో జడ్పీ నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయడం పట్ల విచారణ చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు వెంకటాద్రి, ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రైవేట్ వెంచర్ లో రోడ్డు వెడల్పు ఎన్ని అడుగులు, ఎంత మొత్తం నిధులు మంజూరయ్యాయి ఇవన్నీ తీర్మానాలు లేకుండానే చక చకా పనులు జరిగిపోయాయన్నారు.ఇదంతా ఒక రాజకీయ నాయకుని కనుసన్నల్లో జరుగుతుందని, దీనిపై విచారణ చేపట్టాలని అధికారులను కోరారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-ప్యాపిలి

సైబర్ నేరాల పట్ల ఖాతాదారులకు బ్యాంకు మేనేజర్లు అవగాహన కల్పించాలని ఎస్సై నాగార్జున సూచించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్, ఏపీజీబి, ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు, భద్రతా (సీసీ కెమెరాలు) చర్యలపై, పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలపట్ల ఖాతాదారులకు అవగహన కల్పించడంతో పాటు భద్రత, డిజిటల్ లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. సైబర్ నేరాలను నివారించేందుకు బ్యాంకులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు

ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని రైతులు ఆహార భద్రత, పోషక పథకం ప్రకారం వ్యవసాయం చేయాలని ఏడిఏ చెన్నయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారికి ప్రత్యామ్నాయంగా అపరాల పంటలను సాగు చేయాలన్నారు. మినుము, జొన్న, పెసలు లాంటి పంటలతో పాటు ఆహార ధాన్యాలను, చిరుధాన్యాలను ఎక్కువగా పండించాలని తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, హేమ సుందర్ రెడ్డి, అన్ని రైతు సేవ కేంద్రాల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని వివిధ గ్రామాలలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం శుక్రవారం బ్యాగులు, డైరీలు, క్యాలెండర్లను పంపిణీ చేసారు. పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి, మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు మౌలాలి, ఆంజనేయ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు అనురాధ, న్యాయంతుల్ల, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలినడకన తిరుమలకు భక్తులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణం నుండి తిరుమలకు కాలినడకన శుక్రవారం భక్తులు తరలి వెళ్లారు. ఆళ్లగడ్డ పట్టణముతో పాటు ఉయ్యాలవాడ మండలం, పాంపల్లె గ్రామానికి చెందిన పలువురు భక్తులు 15 సంవత్సరాలుగా కాలినడకన తిరుమల కొండకు బయలుదేరి వెళుతున్నారు.

ఖోఖో విభాగం అధ్యక్షుడిగా మహబూబ్ బాషా

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఖోఖో విభాగానికి అధ్యక్షుడిగా షేక్ మెహబూబ్‌ను నియమించినట్లు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా శుక్రవారం తెలిపారు. నూతన సంవత్సరం



నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

సందర్భంగా పట్టణంలోని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మోమిన్ షబానాను వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూర్ స్టేడియం శిక్షకులు ఉపేంద్ర, రాజేష్, నాగరాజు, విజయ్, హాజీ షరీఫ్, పాన్ మహమ్మద్ పాల్గొన్నారు.

ఎస్ఐకు ఎమ్మార్పీఎస్ నాయకుల సన్మానం

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరంనూతన ఎస్సై జయప్పను ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం రాత్రి శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా మహిళా అధ్యక్షురాలు మల్లెల లక్ష్మీదేవి, నాయకులు నరసాపురం నరసింహుడు, ఓబులేసు, తదితరులు ఎస్ఐకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎస్సై జయప్పను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్ వద్ద ఉన్న పేదలకు కొత్తపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ అరుణ భూపాల్ దుప్పట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఆమె వెంట కొత్తపల్లి ఆర్ఐ సుందరాజు ఉన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ అరుణ భూపాల్

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి

- 14న పోలీస్ లైన్ ఉర్దూ పాఠశాలలో కార్యాచరణ

ప్రజాశక్తి - నంద్యాల

జిల్లాలో ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలని ఉర్దూ భాషా ప్రియులు, ఉర్దూ సాహిత్య సేవా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు సంఘటితమై విస్తృత సేవ చేయాలని నిర్ణయించారు. స్థానిక జమాఅతె ఇస్లామి హింద్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సమావేశమై ఈ మేరకు తీర్మానం చేసారు. ఈ సంధర్భంగా ఉర్దూ సాహిత్య కమిటీ నాయకులు అబ్దుల్ సమద్, అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వివిధ సంఘాలు ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేస్తున్నా తగిన రీతిలో ప్రభుత్వ పరంగా స్పందనలు లేవన్నారు. అందుకే సంఘటితంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ మేరకు భవిష్యత్ కార్యాచరణ, ఉర్దూ జేఏసి ఏర్పాటు, ఉర్దూ పాఠశాల అధ్యయనాలు తదితర అంశాలు చర్చించుటకు ఈ నెల 14వ తేదీ పోలీస్ లైన్ ఉర్దూ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో అపూటా, జేఐహెచ్, ఐవైయం, ఐటా, మదరసా నిర్వాహకులు స్యయద్ జమీలుద్దీన్, హాఫీజ్ సలీం పర్వేజ్, ఎండి ఎగ్బాల్, సద్దాం హుస్సేన్, మొహతరమా పర్వీన్ బాజి, ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మండల అభివృద్ధికి అడ్డుపడేది టిడిపి నాయకులే

- ఎంపిపి ఆర్థర్ సైమన్, వైసిపి మండల నేతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

టీడీపీ నాయకులు కేవలం గోస్పాడు మండలంలో వైసీపీ మెజారిటీ నాయకులు ఉన్నారన్న కక్షతో మండల స్థాయి అధికారులను బెదిరిస్తూ అభివృద్ధి పనులను చేపట్టకుండా అడ్డుకుంటున్నారని, ఎంపీపీ ఆర్థర్ సైమన్ ఆరోపించారు. శుక్రవారం నంద్యాలలోని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గోస్పాడు మండల నాయకులపై, మాజీ ఎమ్మెల్యేపై అనవసర వ్యాఖ్యలు చేస్తూ అసత్యపు ఆరోపణలు చేయడం టీడీపీ నాయకులకు సరికాదన్నారు. టిడిపి నాయకులు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవుపలికారు. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని, నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరగాలంటే టిడిపి నాయకులకు కప్పం కట్టాల్సిందేనని, లేదంటే అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో వైస్ ఎంపిపి రాజు, ఎంపీటీసీ దేవరశెట్టి సుబ్రమణ్యం, చెన్న కృష్ణారెడ్డి, ఇజయ్య, నరసింహా రెడ్డి, రాజారెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణ, జనార్ధన్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



స్వామి వారి ఆభరణాలను సంక్రాంతికల్లా సిద్ధం చేయండి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మద్దూరు గ్రామంలో అపహరణకు గురైన లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆభరణాలను త్వరగా రికవరీ చేసి సంక్రాంతికల్లా సిద్ధం చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎస్సై సురేష్, ఈవో సాయి జయచంద్రారెడ్డి లను ఆదేశించారు. శుక్రవారం గ్రామంలో వెలసిన లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ ఈవో ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను పట్టు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వీలైనంత త్వరగా అపహరణకు గురైన అభరణాలను రికవరీ చేసి సంక్రాంతి నాటికి ఆభరణాలతో తిరిగి స్వామివారిని అలంకరించాలన్నారు. కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యు ఎస్ డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, ఏవో రాజేంద్రప్రసాద్, నంద్యాల పార్లమెంటరీ బీసీ సెల్ ఫోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్, టిఎన్‌టియు సి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, ఓబన్న, వెంకటసుబ్బయ్య, వీరయ్య, సుబ్బరాయుడు, భాస్కర్ రెడ్డి, బషీర్, పంచాయతీ కార్యదర్శులు చిన్నబ్బి, ఆదినారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఎస్ఐ, ఈఓ, గ్రామ పెద్దలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

పంపుహౌస్‌ను కమిసనర్ పరిశీలన

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణానికి తాగునీరు సరఫరా చేసే మల్యాల దగ్గర గల పంపు హౌస్‌ను మునిసిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నందికొట్కూరు పట్టణంలో అన్ని కాలనీలకు నీటి సరఫరా సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఎటువంటి ఆటకం లేకుండా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, జిఎల్ఎస్ఆర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. వాటర్ వర్క్స్ సిబ్బంది ప్రతి లైన్‌కు తిరిగి వాటర్ వేస్ట్ కాకుండా ఎక్కడైనా లికేజీలు ఉంటే తక్షణమే రిపేరి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ డి.ఈ నాసిర్, ఏఈ దినేష్ కుమార్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటరామిరెడ్డి

గ్రామాల అభివృదే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బేతంచెర్ల

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండగ 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బేతంచెర్ల మండలం గోర్లగుట్ట, అంబాపురం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ గ్రామాలలో రహదారులు, కాలువలు, పారిశుధ్య పనులు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడంలో సంబంధిత అధికారులు చొరవ చూపించాలని సూచించారు. అనంతరం బేతంచెర్ల పట్టణం, గోర్లగుట్ట, కొత్తపల్లి, అంబాపురం గ్రామాలలో రైతులకు కొత్త పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహులు, తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో పజిల్ రెహమాన్, టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య,



నాణ్యమైన భోజనం అందించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - చాగలమర్రి

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన బోజనాన్ని అందించాలని ఎంఈఓ అనురాధ కోరారు. శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు మండల పరిషత్ ప్రాథమిక ప్రధాన పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహకులు వంట వండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాత్రలను ప్రతిరోజు శుభ్రపరుచుకుని జాగ్రత్త పరచాలని తెలిపారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులు అందించాలని తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఎం సుబ్రమాణ్యం సిఆర్‌పి ఖాసీంలు పాల్గొన్నారు.



టిడిపి నాయకుడు మృతి

- ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని గొడెగనూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి (81) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుక్రవారం గ్రామానికి చేరుకుని మృత దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపం తెలియజేసారు. కుటుంబానికి భూమా కుటుంబం, టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేసారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,టిడిపి నాయకులు ఇండ్ల లక్ష్మిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సూర్యనారాయణ, బ్రహ్మం, శ్రీనివాసరెడ్డి, రవి, ప్రమోద్ తదితరులు ఉన్నారు.



సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గోకుల్ లక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు రాక, వచ్చిన వారితోనే సమావేశాన్ని నిర్వహించి చేతులు దులుపుకున్నారు.

బోయించెరుపల్లి ఎంపీటీసీ శేఖర్ మాట్లాడుతూ పొదుపు మహిళా సంఘాలలో బుక్ కీపర్‌లు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. జలదుర్గం కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ తన కుమారుడు జాబ్ కార్డు తొలగించారన్నారు. మండల సమస్యలపై సమగ్రంగా చర్చ జరిగిన దాఖలాలు లేవు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి మహమ్మద్ అజరుద్దున్ రాయలసీమ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల అథ్లెటిక్స్ షార్ట్ పుట్ విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లలిత శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ లలిత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ గౌస్, ఐకేసి కోఆర్డినేటర్ డాక్టర్ కే బడే సాహెబ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ఆంజనేయులు , అధ్యాపకులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రీ సర్వే పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలో సమగ్ర భూ సర్వే పనులకు నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ లాంఛనంగా భూమిపూజ చేసి ప్రారంభించారు. తాసిల్దార్ ధోని ఆల్‌ఫ్రెడ్, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖరయ్య, సర్వేయర్ నాగరాజు, వీఆర్వోలు సంజీవరెడ్డి, పుల్లయ్య, వెంకటనారాయణ, గురు స్వామి, వెంకటేశ్వర్లు, ఓబయ్య నరసింహ, అంకాలయ్య, చంద్రమోహన్, హుస్సేన్, రైతులు తదితరులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** శిరివెళ్ల, ఖాదరబాదరా, వెంకటేశ్వరపురం తదితర గ్రామాలలో రీ సర్వేను తహసిల్దార్ ఐ విజయశ్రీ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం భూమి పూజ చేసి లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ చిన్న మల్లయ్య. టిడిపి నేత నీటి సంఘం చైర్మన్ సూర రామ, ఫిదా హుస్సేన్, ఉల్లి వెంకటసుబ్బయ్య, అబూబకర్ సిద్దిక్, వీఆర్వో భాస్కర్ రెడ్డి, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు. **పాములపాడు :** మండల పరిధిలోని జూటూరు గ్రామంలో తాసిల్దార్ సుభద్రమ్మ రీ సర్వేను ప్రారంభించారు. కార్యక్రమంలో డిఐఓఎస్ ఉమాపతి ఆర్ఎస్‌డిటి సుప్రియ, మండల సర్వే ఆఫీసర్ కరిముల్లా వీఆర్వోలు, విఎస్ఎస్‌లు పాల్గొన్నారు.



రుద్రవరంలో రీ సర్వే పనులు ప్రారంభిస్తున్న దృశ్యం



శిరివెళ్లలో...



పాములపాడులో...

బిసిలకు సముచిత స్థానం పట్ల హర్షం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలిలో బీసీలకు సముచిత స్థానం ఇవ్వడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈ.వెంకట రమణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ యాగంటి దేవస్థానం పాలకమండలిలో పి.శ్రీరాములు (నాయి బ్రాహ్మణ) ఎన్.రామశేఖర్ యాదవ్ (యాదవ), తలారి తిరుమలయ్య (వాల్మీకి), ఎస్.మంజుల దేవి(లింగ బలిజ)లకు స్థానం కల్పించినందుకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బీసీలు ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. శనివారం యాగంటి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



మాట్లాడుతున్న ఈ. వెంకటరమణ గౌడు

సీమ నీటి హక్కుల కోసం 'చైతన్య గీతం' ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల

రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా ప్రజలను మరింత చైతన్యవంతులను చేసి, పాలకులపై ఒత్తిడి పెంచే ఉద్దేశంతో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఒక చైతన్య గీతాన్ని ఆవిష్కరించింది. గత రెండేళ్లుగా సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వార్షికోత్సవాల్లో పాల్గొంటున్న ఏడు సంవత్సరాల బాలుడు "యువన్" ఈ ఆడియో పాటను విడుదల చేశారు. నంద్యాల సమితి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చు

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యార్థులు ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చని అమెరికా డాక్టర్ గాదంశెట్టి రామకృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కొండపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ గాదం శెట్టి రామకృష్ణయ్య కుటుంబం 7 లక్షల రూపాయలతో నిర్మించిన డైనింగ్ హాలును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సహాయం చేయాలనే తపనతో తాను పాఠశాలలో డైనింగ్ హాల్‌ను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు గాదంశెట్టి వేణుగోపాల్, నాయకులు డాక్టర్ రవికుమార్, పాఠశాల హెచ్ఎం పి.భాస్కర్ రెడ్డి , ఎస్ఎంసి చైర్మన్ జి. రామమద్దయ్య , ఎస్ఎంసి కమిటీ మెంబర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం దేవస్థానం అన్నప్రాసద పథకానికి పల్నాడు వాసి కె.శ్రీవినోద్ శుక్రవారం విరాళం రూ.2,04,000లు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు పి.దేవికకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.

గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని దుద్యాల, పెద్దగుమ్మడాపురం, ఎర్రమఠం గ్రామాలలోని పొలాల్లో తహసీల్దార్ ఉమారాణి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న అధ్వర్యంలో గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను ప్రారంభించారు. దుద్యాలలో ఎంపీపీ కుసుమలత, గుమ్మడాపురంలో సర్పంచు విజయ్కుమార్లు అధికారులతో కలసి గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, ఉపసర్పంచు మనూర్, టిడిపి నాయకులు రాజు, రాము అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకి సేవ మహోత్సవం

ప్రజాశక్తి బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవాన్ని శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డిల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు.

పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోనే విద్యాశాఖ కార్యాలయంలో మండల పిఆర్టియు డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓలు స్వరూప, శ్రీనివాసులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు దస్తగిరి, సెక్రటరీ షరీఫ్ , నాయకులు పి. ముకుంద రెడ్డి, హుస్సేన్ వలి, మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సంపులో నాగుపాము

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మండలం బిజినవేముల గ్రామంలో శాలి పహిల్వాన్ ఇంటి మంచినీటి సంపులో నాగు పాము ప్రమాదవశాత్తు పడిపోయింది. విషయాన్ని సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ వైల్డ్ లైఫ్ హెడ్ మహమ్మద్ ఇద్రిస్‌కు సమాచారం అందించారు. ఆయన ఆ ప్రాంతానికి వెళ్లి జాగ్రత్తగా నాగుపామును పట్టుకొని సురక్షిత ప్రాంతంలో వదిలిపెట్టారు. శాలి పహిల్వాన్ పామును చంపకుండా రక్షించడంలో సహాయపడినందుకు సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ తరపున అభినందనలు తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణతే ధ్యేయం : ఎఎంఒ

ప్రజాశక్తి - గోస్పాడు

పదవ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అకడమిక్ మానిటరింగ్ అసిస్టెంట్ అధికారి సలీంబాషా సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఆరవ తరగతి విద్యార్థుల తరగతులను పరిశీలించి లాంగ్వేజ్‌లో చదవడం, రాయటం ప్రతి విద్యార్థికి ఖచ్చితంగా రావాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఖాజా హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

